క్లుప్తంగా

పాలకొల్లులో ఎన్‌సీడీ సర్వే



ఎన్‌సీడీ సర్వే చేస్తులు వైద్యులు

పాలకొల్లు సెంట్రల్: ప్రజల ఆరోగ్య సమస్యలపై ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని డాక్టర్ సీహెచ్ ధనలక్ష్మి తెలిపారు. బుధవారం పట్టణంలోని కోడిగట్టు ప్రాంతంలో పీఓ ఎన్‌సీడీ (నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్) 3.0 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ధనలక్ష్మి మాట్లాడుతూ ఈ సర్వేలో నోటి, గర్భాశయ, స్తన క్యాన్సర్ల స్క్రీనింగ్‌తో పాటు రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధులకు స్క్రీనింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిడెమియాలజిస్ట్ గాతల సుభాష్, బంగారువారిచెరువుగట్టు వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పేకాడుతున్న ముగ్గురి అరెస్ట్

యలమంచిలి: మండలంలోని బూరుగుపల్లి శివారు చెరువుల వద్ద పేకాడుతున్నారనే సమాచారం పై దాడి చేసి ముగ్గురు వ్యక్తులను బుధవారం అదుపులోనికి తీసుకున్నట్లు ఎస్సై కర్ణీడి గుర్రయ్య తెలిపారు. వారి వద్ద నుంచి పేక ముక్కలు, రూ.2200 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

రెండు గ్రామాల్లో పశువైద్య శిబిరాలు

యలమంచిలి: మండలంలోని బాడవ, ఏనుగువానిలంక గ్రామాలలో బుధవారం పశు సంవర్ధక శాఖ అధికారులు పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మండల పశు వైద్యాధికారి డాక్టర్ పోరెడ్డి చంద్రశేఖరరెడ్డి ఆధ్వర్యంలో పశు వైద్య సిబ్బంది 115 ఆవులు, 284 గేదెలకు గాలి కుంటు వ్యాధి (గాళ్ల వ్యాధి) రాకుండా టీకాలు వేశారు. మేడపాడు గ్రామంలో గురువారం ఈ శిబిరం నిర్వహిస్తామని, పాడి రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ చంద్రశేఖరరెడ్డి కోరారు.

హోటల్స్, రెస్టారెంట్‌లపై రెవెన్యూ అధికారుల దాడులు

పెనుమంట్ర: మండలంలో వివిధ గ్రామాలలో రెస్టారెంట్‌లు, కాఫీ హోటల్స్, స్వీట్‌షాపులు, చికెన్ సెంటర్‌లలో తహసీల్దార్ వై.రవికుమార్ దాడులు నిర్వహించి గృహ వినియోగ సబ్సిడి వంట గ్యాస్ సిలిండర్లను వినియోగిస్తున్న వారిని గుర్తించరు. ఈ దాడుల్లో 14 గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నామని, ఏడుగురు యజమానులపై 6ఏ కేసులు నమోదు చేశామని తెలిపారు. ఈ దాడుల్లో డిప్యూటీ తహసీల్దార్ ఎలియమ్మ పాల్గొన్నారు.

లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు

పెనుగొండ: ఆచంట వేమవరం ఇసుక గరువులో నీటి ఎద్దడి నివారణకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగు నీరు అందించడానికి సన్నాహాలు చేస్తున్నారు. తాడేరు కాలువ పరిధిలోని 250 ఎకరాలకు సాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై రైతులు స్థానిక ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ దృష్టికి తీసుకు వెళ్లడంతో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు అందించాలని సూచించడంతో తాడేరు డ్రయిన్‌పై ఇసుక బస్తాలపై అడ్డుకట్ట వేసి, ఇంజిన్ల ద్వారా నీటిని అందిస్తున్నారు.

నేడు మర్రితిప్పలో విమోచన ఉజ్జీవ సభ

నరసాపురం రూరల్: మండలంలోని మర్రితిప్ప గ్రామంలో ఫెయిత్ చర్చి ఆధ్వర్యంలో గురువారం విమోచన ఉజ్జీవ సభ నిర్వహిస్తున్నట్లు పాస్టర్ కె.ఎలీషారాజు, ఎలియా తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్డీఓ దాసి రాజు, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్‌లు హాజరవుతారని స్పష్టం చేశారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



రామాలయంలో ప్రతిష్ఠించిన సీతారామాంజనేయ సహిత లక్ష్మణస్వామి

యలమంచిలి: స్థానిక భాగ్యవతినగర్‌లో నూతనంగా నిర్మించిన రామాలయంలో బుధవారం శ్రీ హనుమ, లక్ష్మణ, సీతా సమేత శ్రీ కోదండ రామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యాలయంలో కన్నుల పండువగా నిర్వహించారు. ఆగమమహదాచార్య ఖండవల్లి సూర్యనారాయణాచార్యులు బ్రహ్మత్వంలో కడలి సత్యనారాయణ, మణి దంపతులు పీటలపై కూర్చుని ప్రతిష్ఠ పూజలు నిర్వహించారు. శ్రీహనుమ, లక్ష్మణ, సీతా సమేత శ్రీ కోదండ రామచంద్రస్వామితోపాటు పరివార దేవతలు, గణపతి ప్రతిష్ఠ నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ కడలి నరసింహారావు, భాగ్యవతి నగర్ శ్రీరామ యూత్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నసమారాధన ఏర్పాటు చేశారు.

పేదల సంక్షేమానికి వైఎస్సార్ సీపీ అండ

పెనుగొండ: పేదల సంక్షేమానికి పాటుపడ్డ ఏకైక పార్టీ వైఎస్సార్ సీపీ అని మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. బుధవారం పోడూరు మండలం తూర్పుపాలెం క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ సీపీ 15వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన వందలాది మంది కార్యకర్తల మధ్య పార్టీ పతాకావిష్కరణ చేశారు. 15 ఏళ్ల పార్టీ ప్రస్థానంలో పార్టీ ఎన్నో కష్టసుఖాలను ఎదుర్కొన్నదన్నారు. కష్టాలు వచ్చిన ప్రతీసారీ కార్యకర్తలు పార్టీకి అండగా నిలిచారన్నారు. పార్టీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అపోహలు, ప్రచారాలు నమ్మవద్దన్నారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా కార్యకర్తల అండతోనే తిరిగి అధికారం చేజిక్కుంచుకుంటామన్నారు. అనంతరం భీమవరంలో నిర్వహించిన యువత పోరుకు ఆచంట నియోజకవర్గం నుంచి మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. కార్యక్రమంలో ఎంపీపీలు పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), కర్రి నారాయణ రెడ్డి(వాసు), డి సుమంగళి, జెడ్పీటీసీ సభ్యులు గుంటూరి పెద్దిరాజు, కర్రి గౌరి సుభాషిణీ, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి మేడపాటి సాయి చంద్రమౌళీశ్వర రెడ్డి, మండల కన్వీనర్లు నల్లిమిల్లి వేణు ప్రతాప రెడ్డి(బాబిరెడ్డి), పిల్లి నాగన్న, జక్కంశెట్టి చంటి, పోడూరి రామయ్య, పలివెల శ్రీను,పులిదిండి వెంకటేశ్వరరావు, గుబ్బల వీర బ్రహ్మం, కర్రి వేణు బాబు, జక్కంశెట్టి శ్రీరాములు, కోట వెంకటేశ్వరరావు, పిల్లి రుద్ర ప్రసాద్, చిటికెన బాబి, కేశవరపు గణపతి, నక్కా సూర్యనారాయణ, నామన వీర్రాజు, కాకిలేటి బాపిరాజు, కొవ్వూరి చిన్న తదితరులు పాల్గొన్నారు.

ఇలపర్రులో

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం బుధవారం ఇలపర్రులో ఘనంగా నిర్వహించారు. మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల మాల వేసి, పతాకావిష్కరణ చేశారు. అనంతరం పార్టీ కార్యకర్తల సమక్షంలో కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షురాలు దండు పద్మావతి, ఎంపీటీసీ పడపట్ల పద్మ నాగేశ్వరి, మండల ఉపాధ్యక్షుడు పులిదిండి వెంకటేశ్వరరావు, పంచాయతీ సభ్యులు సాదే గోపాలం కటికతల మోహన్‌రావు, పులిదిండి మోహనరావు, పీతల ప్రభాకర రెడ్డి, గున్నం లాజర్, గుణపాటి సంజీవరావు, దిడ్ల శ్రీను, మంగం పండు తదితరులు పాల్గొన్నారు.



పెనుగొండ: తూర్పుపాలెంలో కార్యకర్తలు, నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పాలకొల్లులో..

పాలకొల్లు సెంట్రల్: వైఎస్సార్ సీపీ ఆవిర్భావం నుంచి పేదప్రజలకు అండగా నిలుస్తూ ఉందని వైఎస్సార్ అంటే పేద బడుగు బలహీన వర్గాలకు ఒక భరోసా అని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి) అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద వైఎస్సార్ సీపీ 15వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుడాల గోపి మాట్లాడుతూ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించి అండగా నిలిచారని తెలిపారు. నేడు ప్రతిపక్షంలో ఉన్నా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ నేనున్నానని భరోసా కల్పిస్తున్నారన్నారు. ముందుగా గుడాల గోపి పార్టీ నాయకుల సమక్షంలో పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్‌చేశారు. అనంతరం భీమవరంలో నిర్వహించనున్న యువత పోరు కార్యక్రమానికి పార్టీ కార్యాలయం నుంచి పెద్ద ఎత్తున మోటర్ సైకిల్ ర్యాలీతో బయలుదేరి స్థానిక గాంధీబొమ్మల సెంటర్ వరకూ వెళ్లారు. అక్కడ దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అక్కడి నుంచి సుమారు 20 కార్లలో ర్యాలీగా భీమవరం తరలి వెళ్లారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కుమార దత్తాత్రేయ వర్మ, కర్రా జయసరిత, ఉచ్చుల స్టాలిన్, ఖండవల్లి వాసు, బండి రమేష్, పెదపాటి పెద్దిరాజు, వడ్లపాటి సురేష్, సాలా నర్సయ్య, బోణం బులివెంకన్న, చింతపల్లి సాయిబాబు, కొర్రపాటి వీరాస్వామి, కోరాడ శ్రీనివాసు, మామిడిశెట్టి చిట్టిబాబు, జోగాడ ఉమామహేశ్వరరావు, మోకా నరసింహారావు, పెద్దిరాజు, గుడాల సురేష్, తలువూరి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



పాలకొల్లు సెంట్రల్: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న గుడాల శ్రీహరిగోపాలరావు

సంక్షేమం లక్ష్యంతోనే వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం

నరసాపురం: రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంతోనే వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం జరిగిందని వైఎస్సార్‌సీపీ కేంద్రపాలక మండలి సభ్యుడు, సీనియర్ నేత పీడీ రాజు, మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ అన్నారు. బుధవారం వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని నరసాపురంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. రైల్వేస్టేషన్‌రోడ్డులోని పార్టీ కార్యాలయంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రతిమకు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా పీడీ రాజు, చైర్‌పర్సన్ మాట్లాడుతూ రాష్ట్రంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి తరహా సువర్ణ పాలన అందించడానికి యువ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రంగా ఈ ఐదేళ్ల పాటు శ్రమించారని అన్నారు. అనంతరం భీమవరంలో నిర్వహించిన యువత పోరు కార్యక్రమానికి నరసాపురం పట్టణం, మండలానికి సంబంధించిన నాయకులు, కార్యకర్తలు కార్లు, మోటార్‌సైకిళ్లపై బయలుదేరి వెళ్లారు. మొగల్తూరు మండలానికి సంబందించి మొగల్తూరు గాంధీబొమ్మలు సెంటర్ నుంచి బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో ఎంపీపీ మైలా బత్తుల సోనీ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బర్రి శంకరం, జెడ్పీటీసీ సభ్యుడు బొక్కా రాధాకృష్ణ, పార్టీ పట్టణ అధ్యక్షుడు కామన బుజ్జి, మండల అధ్యక్షుడు రమేష్, తిరుమాని నాగరాజు, మాదాసు గోపాలకృష్ణ, కాకిలేటి ఆనంద్, మాజీ జెడ్పీటీసీ చాగంటి సత్యనారాయణ, వైకేఎస్, పప్పుల రామారావు, కావలి నాని, పార్టీ బీసీసెల్ రాష్ట్ర కార్యదర్శులు దొంగ మురళి, కర్రి ఏసుబాబు, బుడితి సుమన్, చదలవాడ మెర్లిన్, తెన్నేటి గిరి, వంగలపూడి జక్కరయ్య, గొట్టుముక్కల సూర్యనారాయణరాజు, కడలి పెద్దిరాజు, షానవార్ ఖాన్, బాషాఖాన్, సిర్రా కాంతమ్మ, పాలపర్తి బోస్, ద్వారా ప్రసాద్, గమిడి మధుబాబు, యర్రా శ్రీను, విన్నా ప్రకాష్, ఇంజేటి రవీంద్ర పాల్గొన్నారు.

యువత పోరుకు తరలిన నాయకులు

యువతకు నిరుద్యోగభృతి, విద్యార్థులకు ఫీజు రీఎంబెర్స్‌మెంట్ బకాయిల చెల్లింపు తదితర హామీల పరిష్కారం కోరుతూ భీమవరం కలెక్టరేట్‌లో బుధవారం వైఎస్సార్ సీపీ చేపట్టిన ఆందోళనకు నరసాపురం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ జిల్లా అధ్యక్షుడు, నియోజకవర్గ కన్వీనర్ ముదునూరి ప్రసాదరాజు ఆధ్వర్యంలో వేలాదిగా తరలివెళ్లారు.

జుత్తిగలో..

పెనుమంట్ర: మండలంలోని జుత్తిగ గ్రామంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు కొవ్వూరి చిన్నారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ తమనంపూడి వీరారెడ్డి, ఏఎంసీ మాజీఉపాధ్యక్షుడు గుడిమెట్ల సాయి మురళీరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పెనుగొండ: ఇలపర్రులో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం



నరసాపురం: వైఎస్సార్ సీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



పాలకొల్లు సెంట్రల్: గుడాల గోపి ఆధ్వర్యంలో ద్విచక్రవాహన ర్యాలీగా భీమవరం వెళుతున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



పెనుమంట్ర: జుత్తిగలో వైఎస్సార్ విగ్రహం వద్ద ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహిస్తున్న నాయకులు

15న కృష్ణ మందిరం ప్రారంభం

పెనుగొండ: సిద్ధాంతంలో భీమవరం ఉద్దరాజు ఆనందరాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన చావలి పేరమ్మ కృష్ణ మందిరాన్ని ఈ నెల 15న ప్రారంభించనున్నట్లు ఉద్దరాజు ఆనందరాజు ఫౌండేషన్, ఆనంద గ్రూప్ ఆఫ్ కంపెనీ చైర్మన్ ఉద్దరాజు కాశీ విశ్వనాథరాజు తెలిపారు. బుధవారం సిద్ధాంతంలో వివరాలు తెలుపుతూ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, ఎస్.వ్యాస యోగ యూనివర్శిటీ బెంగుళూరు ఛాన్సలర్ , సిద్ధాంతం చావలి ట్రస్ట్ ఫౌండర్ కంభం పాటి సుబ్రహ్మణ్యం పాల్గొంటారన్నారు, అనంతరం ప్రముఖ గజల్ గాయకులు డాక్టర్ గజల్ శ్రీనివాస్ గాన నీరాజనం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతపల్లి గనిరాజు(చంటి), హిందూ ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా పొగాకు వ్యతిరేక దినోత్సవం

నరసాపురం రూరల్: ధూమపానం ఆరోగ్యానికి హానికరమైనదే కాక సమాజానికి కూడా ప్రమాదకరమైనదేనని స్వర్ణాంధ్ర కళాశాల అధ్యాపకుడు స్వామినాథన్ అన్నారు. బుధవారం నరసాపురం మండలం సీతారామపురంలోని స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో నో స్మోకింగ్ డే ను కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇలాంటి రుగ్మతలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. కళాశాల చైర్మన్ కేవీ సత్యనారాయణ, ట్రెజరర్ కేవీ స్వామి, పాలకవర్గ సభ్యులు అడ్డాల శ్రీహరి, ప్రిన్సిపాల్ సురేష్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ గోపీచంద్, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ విస్సా మాణిక్యాలరావు, ఎంవీ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న స్వర్ణాంధ్ర అధ్యాపకుడు స్వామినాథన్

లంకలకోడేరులో..

పాలకొల్లు సెంట్రల్: పొగాకు ఉత్పత్తుల నుంచి దూరంగా ఉంటే అనేక వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చని లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అడ్డాల ప్రతాప్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని కాపవరం గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ క్యాంపులో పొగాకు వ్యతిరేక దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే నష్టాలను వివరించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, సూపర్‌వైజర్ జి ఉదయ్ చందర్, ఎస్‌టిఎస్ఎస్‌బీ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చారిత్రక చిత్ర వైభవం గ్రంథావిష్కరణ



రవీంద్ర భారతిలో గ్రంథావిష్కరణ చేస్తున్న దృశ్యం

పెనుగొండ: వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకుడు వైట్ల కిషోర్‌కుమార్ రాసిన చారిత్రక చిత్ర వైభవం గ్రంథాన్ని హైదరబాద్ రవీంద్ర భారతీలో యువ కళావాహిని ఆధ్వర్యంలో ప్రఖ్యాత సినీ నటి ప్రభ ఆవిష్కరించారు. ఈ మేరకు బుధవారం వివరాలను ఆచంటలో వైట్ల కిషోర్ విలేకరరులకు తెలిపారు. తెలుగు చిత్ర సీమలో వచ్చిన అద్భుత చారిత్రక చిత్ర విశేషాలను గ్రంథస్తం చేయడం అభినందించ తగిన విషయమని ప్రభ ప్రశంసించారు. గ్రంథాన్ని సినీ విజ్ఞాన విశారద ఎస్ వీరామారావు, మాణిక్యేశ్వర దంపతులకు అంకితం ఇచ్చినట్లు తెలిపారు.

ఆక్వా రైతులను ఆదుకోవాలి

పాలకొల్లు సెంట్రల్: జిల్లాలో ఆక్వా రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆక్వా రైతులను ఆదుకోవాలని సీపీఎం రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు బి.బలరాం అన్నారు. బుధవారం పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఫీడ్‌లో నాణ్యత లేకపోవడంతో తీవ్ర సమస్యను ఎదుర్కొంటున్నారని అన్నారు. గత నెల వరకూ కిలో రూ. 280 ఉండేదని గత పది రోజులుగా కిలో ధర రూ. 230 కి పడిపోయిందని తెలిపారు. ఆక్వా రైతు ఇలా టన్నుకు సుమారు రూ. 50 వేల వరకూ నష్టపోతున్నారన్నారు. ఫీడ్‌కు సంబంధించిన ముడి సరుకు ధరలు తగ్గినా ఫీడ్ ధరలు మాత్రం దారుణంగా పెంచేశారన్నారు. వారి ఇష్టారాజ్యంగా విక్రయాలు చేస్తున్నారని వీరిపై ప్రభుత్వం చర్యలు చేపట్టకపోతే ఆక్వా సాగు కష్టమవుతుందని అన్నారు. ప్రభుత్వం విద్యుత్ రాయితీ పేరుకే ఇస్తుందని ఇందన, ట్రూ అప్ సర్వీస్ చార్జీలు రూపంలోనో మరో రూపంలోనో వసూలు చేసేస్తుందన్నారు. ప్రభుత్వం పంటలను ఎలా కొనుగోలు చేస్తుందో ఆక్వాను కూడా అలానే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ జవ్వాది శ్రీనివాస్ పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బలరాం

వైఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్‌గా సతీష్

నరసాపురం: ప్రతిష్టాత్మకమైన నరసాపురం వైఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్‌గా ప్రముఖ వైద్యుడు అందే రామసతీష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. ప్రస్తుతం రామసతీష్ జాయింట్ సెక్రటరీగా కొనసాగుతున్నారు. గత 42 ఏళ్లుగా సెక్రటటీ అండ్ కరస్పాండెంట్‌గా వ్యవహరిస్తున్న డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ వయో సంబంధిత ఇబ్బందులు కారణంగా ఆ పదవి నుంచి తప్పుకుని బాధ్యతలు తగ్గించుకున్నారు. ఆయన కళాశాల వైస్ ప్రెసిడెంట్‌గా ప్రమాణస్వీకారం చేశారు. అలాగే జాయింట్ సెక్రటరీగా యర్రమిల్లి శివసుబ్రహ్మణ్యం ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం కళాశాల గవర్నింగ్‌బాడీ మెంబర్లు, అధ్యాపకులు, పట్టన ప్రముఖులు సతీష్‌ను అభినందించి సత్కరించారు.



అందే రామసతీష్‌ను సత్కరిస్తున్న దృశ్యం

చెల్లాయమ్మ కుటుంబ సభ్యులకు పరామర్శ

పెనుమంట్ర: మాతృమూర్తి చెల్లాయమ్మ మృతి వైఎస్సార్‌సీపీకి తీరని లోటని మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. వెలగల చెల్లాయమ్మ (93) ఇటీవల మృతి చెందిన వార్తను తెలుసుకున్న శ్రీరంగనాథరాజు బుధవారం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమెకు నలుగురు కుమారులు ఉన్నారు. రెండో కుమారుడైన వెలగల కనికిరెడ్డి వెలగలవారిపాలెం గ్రామ ఉపసర్పంచ్‌గా, అత్తిలి ఏఎంసీ డైరెక్టర్‌గా పని చేశారు. ముందుగా శ్రీరంగనాథరాజు చెల్లాయమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తాడి రాజారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు మాంద్రు శాంతా వెంకటేష్, మాజీ సర్పంచ్ తాడి రాజారెడ్డి, వైఎస్సార్‌సీపీ యువజన నాయకులు తాడి అజయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చెల్లాయమ్మ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు

ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే కఠిన చర్యలు

నరసాపురం: ప్లాస్టిక్ కవర్లు వినియోగించినా క్రయవిక్రయాలు జరిపినా చర్యలు తీసుకుంటామని నరసాపురం మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య హెచ్చరించారు. బుధవార కమిషనర్ మున్సిపల్ కార్యాలయంలో స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, వ్యాపారులు, పారిశుద్ధ్య కార్మికులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తి నిషేధించామని స్పష్టం చేశబూరు. పర్యావరణానికి, ఆరోగ్యానికి హాని కలిగించే ప్లాస్టిక్ వినియోగంపై ఇకపై కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. వ్యాపారులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో పర్యావరణ పరిరక్షణ డీఈఈ(ఏలూరు) కె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య

రసధుని ఆధ్వర్యంలో తెలుగు కవితల పోటీలు

పాలకొల్లు సెంట్రల్: ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని ఉభయ రాష్ట్రాల స్థాయి తెలుగు కవితల పోటీలు నిర్వహిస్తున్నట్లు రసధుని సంస్థ కోశాధికారి యర్రంశెట్టి వెంకటరత్నం తెలిపారు. బుధవారం రసధుని సాహితీ సంస్థ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు రూ. 1500, రూ. 1000, రూ. 500 బహుమతులతో పాటు రెండు ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. రచయితలకు నచ్చిన ఏదైనా సామాజిక అంశంపై రాయాలి, అది గతంలో ఎక్కడా ప్రచురణ కానిదై ఉండాలి. కవితను ఓ తెల్లకాగితంపై 25 వరుసలకు మించకుండా ఉండాలి. స్వీయ రచన ఎక్కడా ప్రచురణ కాని కవిత అని హామీ పత్రంతో పాటు మీ పూర్తి చిరునామా, ఫోన్ నెంబర్‌తో సహా ఈ నెల 26వ తేదిలోపు పోస్ట్ ద్వారా పంపించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 80197 47136, 73963 37393కు ఫోన్ చేయాలని కోరారు.

యువతపై లాఠీచార్జీ దారుణం

భీమవరం: కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో యువత పోరు కార్యక్రమం చేపడితే రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ సీపీ శ్రేణులు, నిరసన చేస్తున్న యువతపై పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించడం దారుణమని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చీకటిమల్లి మంగరాజు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం భీమవరం కలెక్టరేట్‌లో డీఆర్వో ఎం వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంగరాజు మాట్లాడుతూ చేయడం దారుణమని పోలీస్ తీరు మార్చుకోవాలని మంగరాజు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర నాయకులు మానికొండ శ్రీనుబాబు, కోట రత్న రాజు, మహమ్మద్ చాన్ భాషా, ఎం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.